తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
06 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసులు,

# విచారణలు పండుగకు ముందే పూర్తి చేయాలి

- ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి ○ ప్రతి క్లెయిమ్, అభ్యంతరంపై ఎస్ఓపీ ప్రకారం చర్యలు చేపట్టాలి
- రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి మినిట్స్ నమోదు చేయాలి
- పెద్దపల్లి ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి సమీక్ష




**పెద్దపల్లి,అక్టోబర్ 05(జనంసాక్షి) :** ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను పండుగకు ముందే పూర్తి చేయాలని, నిర్ణీత కాలపట్టికను ఖచ్చితంగా పాటించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతోలి కలిసి ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై అధికారులతో ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులు చాలా మంచి పని చేస్తున్నారని అభినందించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను పండుగకు ముందే పూర్తి చేయాలని సూచించారు. పండుగ సమయంలో సిబ్బందికి విధుల నిర్వహణలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున, అప్పటిలోగా పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అన్ని రికార్డులను రీకన్సైల్ చేయాలి,ఎక్కువ తొలగింపులు, చేర్పులున్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

**- రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి :**
ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీలతో అన్ని స్థాయిల్లో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. ప్రతి సమావేశానికి సంబంధించిన మినిట్స్ కాపీలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేసి భద్రపరచాలని తెలిపారు.

**- అర్హులైన ఓటర్లను గుర్తించి తుది నివేదికలో పొందుపరుస్తున్నాం :**
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన అన్ని అనామలీలు, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి,వారి నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన పత్రాలు, వివరాలను పరిశీలించి తుది నివేదికలో పొందుపరుస్తున్నామని వివరించారు.ప్రస్తుతం బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నారని తెలిపారు. పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో కూడా ఓటరు అర్హత కలిగి ఉన్నట్లయితే, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన ఇతర పత్రాలను సమర్పించేలా వారికి సహకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.18 సంవత్సరాలు పూర్తిచేసుకునే వారి నుంచి ఫారం-6 దరఖాస్తుల స్వీకరణ..ఇంటింటి సర్వే సందర్భంగా 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే అర్హులైన యువత నుంచి వార్తా లోపలి పేజీలో

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వేములవాడ (జనంసాక్షి):** జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలు వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీలు కొనసాగుతుండగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించి.. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పోటీల నిర్వహణ, క్రీడాకారులు పాల్గొనడం పై జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ప్రజల సహకరించాలి..

- పిల్లల మొబైల్ వినియోగంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి..
- అనుమానాస్పద కార్యకలాపాలపై 112కు సమాచారం ఇవ్వాలి..
- గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్..

వార్తా లోపలి పేజీలో





## ప్రజావాణిలో 109 ఫిర్యాదులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 5 (జనంసాక్షి)**
కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 109 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని అధి కారులను ఆదేశించారు. నిర్ణీత గడువులో చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు ల పరిష్కారాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎన్.వై. గిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## మహనీయుల స్ఫూర్తిని మనమంతా

# ఆదర్శంగా తీసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- గడ్డం.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,అక్టోబర్ 05(జనంసాక్షి) :**
మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలనిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో లిఅదనపు కలెక్టర్ బి. శ్రీరాములులి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు గడ్డం.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి వార్తా లోపలి పేజీలో

# ప్రజావాణికి 145 దరఖాస్తులు

### అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 06 (జనంసాక్షి) :** పాత కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 145 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వార్తా లోపలి పేజీలో



# గైదిగుట్ట గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ

రుద్రంగి అక్టోబర్ 5 (జనంసాక్షి)
ఉమ్మడి మానాలలోని గైదిగుట్ట తండ గ్రామంలో సోమవారం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కో-ఆపరేటివ్ చైర్మన్, నిజామాబాద్ మాజీ పీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తోందని అన్నారు.రైతులకు రుణమాఫీ,రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని, గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తయితే గ్రామస్తులకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రూపుల నాయక్ తండ గ్రామ సర్పంచ్ జవహర్ నాయక్,రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ కార్యదర్శి తూమ్ జలపతి,రిటైర్డ్ ఏడీఈ లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, గంగాధర్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తారక ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా కూనబోయిన బాలరాజు

ఇల్లంతకుంట, అక్టోబర్ 5 (జనంసాక్షి):
ఇల్లంతకుంట మండల కేంద్రంలో తారక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా కూనబోయిన బాలరాజు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కూనబోయిన కార్తీక్, రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా రేగుల కార్తీక్, రైటర్‌గా కూనబోయిన వేణు, క్యాషియర్‌గా సాన నర్సయ్య, గౌరవ అధ్యక్షుడిగా కూనబోయిన శంకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, ముదిరాజ్ సమాజ ఐక్యతకు కృషి చేస్తూ సభ్యుల సంక్షేమానికి పాటుపడాలని వారు ఆకాంక్షించారు.





## ప్రజావాణికి 7 దరఖాస్తులు

ముస్తాబాద్ అక్టోబర్ 05 (జనంసాక్షి)
ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 7 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో లచ్చులు, రెవెన్యూ అధికారి ఎండి ఫారుక్ తెలిపారు. రెండు దరఖాస్తులు రెవెన్యూ శాఖకు,ఒకటి హౌసింగ్ దరఖాస్తు సంబంధించినవిగా ఉన్నాయి.అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేసి, సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఫోన్లో బిజీ బిజీగా కాలయాపన చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

## కరెంటు కష్టాలు తీర్చాలని ఎస్ కి ఫిర్యాదు చేసిన సర్పంచులు

ముస్తాబాద్ అక్టోబర్ 05 (జనం సాక్షి)
విద్యుత్ సమస్యలపై సిరిసిల్ల సెస్ ఎస్ శ్రీనివాస్ కు కలిసినా మండల సర్పంచులు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్,చిట్టీ నర్సింగరావు, బొమ్మిన అంజనేయులు, గన్నే రఘు, గ్రామాలలో కరెంటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ముస్తాబాద్ మండలంలో సెస్ ఏఈ ,అసలు ఉన్నాడా లేదా గ్రామాలలో కరెంటు సమస్యలు ఎవరు తీరుస్తారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలంలో 24 గంటలు కరెంటు అందించిన ఘనత కేసీఆర్ దే తెలంగాణ ప్రజలకు కరెంటు సమస్య లేకుండా చూసింది కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు గోస ఏర్పడింది. దీని పట్టించుకునేది ఎవరని సర్పంచుల ఆవేదన





## బోరు మోటార్‌కు భూమిపూజ నిర్వహించిన సర్పంచ్

రుద్రంగి, అక్టోబర్ 5 (జనంసాక్షి)
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని 4వ వార్డులో బోరు మోటార్‌కు సోమవారం భూమిపూజ చేశారు. వార్డు మెంబర్ చెప్యాల గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ,మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... 4వ వార్డులో నీటి సమస్య తీర్చడానికి బోరు మోటార్ వేయడం జరుగుతుందని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు. ఇప్పటివరకు గ్రామంలో నీటి సమస్య తీర్చడానికి 12 బోర్లు వేయడం జరిగిందని, ఇంకా ఏదైనా వార్డులో నీటి సమస్య ఉంటే పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని కోరారు. వార్డు మెంబర్ గణేష్ మాట్లాడుతూ తమ వార్డులో నీటి సమస్య ఉందని వార్డు మహిళలు తెలపడంతో సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా స్పందించి బోరు మోటార్ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ కొమిరే శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్,వార్డు మెంబర్లు ఉప్పులూటీ గణేష్,ఎర్రం అరవింద్,పుదారి మహిపాల్,ద్యావల రవి,గుగ్గిళ్ల వెంకటేష్,గంధం మనోజ్,పున్నూరి శ్రీనివాష్,అంబటి శ్రీనివాస్,రొమాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరి కి డాక్టరేట్ హిమాచల్ ప్రదేశ్ అర్ని యునివర్సిటీ ప్రకటన

సిరిసిల్ల టౌన్ అక్టోబర్5 (జనంసాక్షి)
జిల్లా కేంద్రానికి చెందిన మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ బి, ఆర్ , ఎస్ నాయకుడు గూడూరి ప్రవీణ్ కు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని అర్ని విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. ఈ మేరకు అధికారికంగా లేఖ ద్వారా తెలిపింది. రాజనీతి శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన ఎంఫిల్ అనంతరం పరిశోధక విద్యార్థిగా పరిణామం చెందారు. భారత దేశంలో సామాజిక మాధ్యమాల ప్రభావం, రాజకీయ చైతన్యం అంశంపై చేసిన విస్తృత పరిశోధన గ్రంథాన్ని డాక్టరేట్ అవార్డుకు విశ్వవిద్యాలయం ఎంపిక చేసింది. డాక్టరేట్ రావడం పట్ల మానేరు రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, గెంట్యాల భూమేష్, ఆడెపు లక్ష్మణ్,పత్తిపాక మోహన్, టి,వి, నారాయణ,ఎలగొందరవి,అంకారపురవి,మదురిఅనిత, శ్రీమతి, సౌమ్య లు అభినందనలు తెలిపారు.




## కరెంటు కష్టాలు.. ఎండుతున్న పంటలు



ముస్తాబాద్ అక్టోబర్ 05( జనం సాక్షి)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని విద్యుత్ సమస్యను తొలగించాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్న మాజీ ఉప సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ఉన్నప్పుడు కరెంటు సమస్య లేకుండె టిఆర్ఎస్ హయాంలో మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి గోదావరి నీళ్లు వచ్చేవి. కెసిఆర్ పాలనలో ఎరువులు. విత్తనాలు. కరెంటు. సాగునీటికి ఇబ్బంది లేకుండె. ఎర్రటి ఎండల్లో కూడా మల్లన్న సాగర్ నుంచి చెరువులు. కుంటలకు. వ్యవసాయ నికి నీరు అందించెను మొన్నటి వానకు ఎగువ మానేరు ప్రాజెక్టు పూర్తిగా నిండికుండలాగా ఉండెను. బోరు బావులలో నీరు వచ్చేను. కానీ కరెంటు సమస్య వలన రైతులకు పొలాలకు కరెంటు కోతలు విధిస్తున్నారు. విద్యుత్ కోతలు రైతన్న వేతలు అప్రకటిత విద్యుత్ కోతలు ట్రిప్పింగుల బెడద. త్రీ ఫేజ్ సరఫరా లో అంతరాయంతో కాలుతున్న మోటార్లు. పొట్ట దశలో ఎండుతున్న పొలాలు. పట్టించుకోని ప్రభుత్వం ఇప్పటికైనా సెస్ అధికారులు మొద్దు నిద్ర వదిలి ప్రజలకు గ్రామాలకు అందుబాటులో ఉండి పనిచేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వరద బాలయ్య, ఎద్దండి వెంకటరెడ్డి, సంపత్ బాల్ రెడ్డి, గాండ్ల రాజు, సత్యం గ్రామాల రైతుల పాల్గొన్నారు

## వెల్జీపురంకు సబ్‌స్టేషన్‌కు మంజూరు సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

ఇల్లంతకుంట, అక్టోబర్ 5 (జనంసాక్షి):
మండలంలోని వెల్జీపురం గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కావడంతో గ్రామ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ నాయిని నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామ రైతులు గత పదేళ్లుగా లోవోల్టేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సబ్‌స్టేషన్ మంజూరుకు కృషి చేశారని పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ మంజూరుతో రైతుల విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ గుండ వెంకటేశం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లకొమటి శంకర్ యాదవ్, వార్డు సభ్యుడు బొజ్జ శ్రీనివాస్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.






## గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థిని కోలేటి కనిష్కకు ఐఐటీ మద్రాస్ లో సీటు సాధించింది

**- నా విజయానికి కళాశాల అధ్యాపక బృందం అందించిన ప్రత్యేక శ్రద్ధ**

**- అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు... కోలేటి కనిష్క..**

**- అభినందించిన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్**

**పెద్దపల్లి,అక్టోబర్ 05(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాల, లో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసుకొన్న విద్యార్థిని కోలేటి కనిష్క, ఐఐటి మద్రాస్ నిర్వహించిన ప్రత్యేక ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి బీఎస్సీ డేటా సైన్స్ అండ్ అప్లికేషన్స్ కోర్సులో సీటు సంపాదించింది. ఈ సందర్భంగా కోలేటి కనిష్క మాట్లాడుతూ,గాయత్రి జూనియర్ కళాశాల అధ్యాపక బృందం అందించిన ప్రత్యేక శ్రద్ధ, నాణ్యమైన బోధన, నిరంతర మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధించగలిగానని పేర్కొంది. తన విజయానికి సహకరించిన అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ కోలేటి కనిష్కను ఘనంగా అభినందించారు. విద్యార్థిని విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**

**పెద్దపల్లి,అక్టోబర్ 05 (జనంసాక్షి) :**



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన బండ్రి అజయ్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గౌడ అశోక్ తన కుమార్తె గౌడ శ్రీవల్లికు 100% వికలాంగత్వం ఉందని తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తంగెళ అనిత తాను బిఎస్సి నర్సింగ్ పూర్తి చేశానని తనకు జిల్లాలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టర్లో ఏదైనా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారిది సొసైటీ కి రాస్తూ ఔట్సోర్సింగ్ కింద అవకాశాలు వచ్చినప్పుడు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్వరి తన ఇంటికి సింగరేణి ప్రాజెక్టు వారు ప్రాజెక్టు నెంబర్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా కొమురయ్య గౌడ్ ఎన్నిక

**సుల్తానాబాద్,అక్టోబర్ 05(జనంసాక్షి) :**



మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘము ఎన్నికలు, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దెల నర్సయ్య, దొంకేన తిరుపతి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా బొంగోని కొమురయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి గా మేరుగు వెంకటేశం. ఉపాధ్యక్షులు గా పాతూరి లక్ష్మీనారాయణ, బూరుగు అంజయ్య కోశాధికారి గా ఆషాడం రమేష్ లను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుల్తానాబాద్ రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రామప్పకు సింగరేణి మైనింగ్‌తో ముప్పు అవాస్తవం..

**- సమగ్ర..శాస్త్రీయ అధ్యయనం తర్వాతే మైనింగ్‌పై ముందుకు..**

**- సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ..**

**గోదావరిఖని, జనంసాక్షి :**

ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి సింగరేణి మైనింగ్‌తో ముప్పు పొంచి ఉందని వస్తున్న వార్తలు కేవలం అపోహలు,అవాస్తవాలు మాత్రమే అని సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. సింగరేణి ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ లో చేపట్టాలని తలపెట్టిన వెంకటాపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు విషయంలో సమగ్రంగా శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాతే ముందుకు వెళ్లాలని నిర్ణయించామని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ విషయంలో భారత పురావస్తు శాఖ, ఇతర ప్రతిష్టాత్మక సంస్థలు శాస్త్రీయంగా అధ్యయనం చేసి ఇచ్చే నివేదికల ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది. బాధ్యతాయుతమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణి తెలంగాణకు చెందిన ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం చేకూర్చబోదని, వారసత్వ సంపద పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేసింది. పర్యావరణహితమైన చట్టబద్ధమైన మైనింగ్ కార్యకలాపాలు మాత్రమే సింగరేణి అధిక ప్రాధాన్యాలు అని పునరుద్ఘాటించింది.

**ప్రజావాణికి 145 దరఖాస్తులు**

**ఇక నుండి కొత్త కలెక్టరేట్ లో "ప్రజావాణి "**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చే వారం నుండి నూతన కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం నుండి నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని, ప్రజావాణి కార్యక్రమం అక్కడే నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసులు, విచారణలు పండుగకు ముందే పూర్తి చేయాలి

ఫారం-6 దరఖాస్తులను సేకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మున్సిపల్ ప్రాంతాల్లో వార్డు అధికారులు, ఇతర సిబ్బంది భాగస్వామ్యం మున్సిపల్ ప్రాంతాల్లో ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వార్డు అధికారులు, ఇతర సిబ్బంది కూడా కార్యక్రమంలో భాగస్వాములై పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బీఎల్ఓలకు అవసరమైన సహకారం అందిస్తూ, ఇంటింటి సర్వే, పత్రాల సేకరణ, ఓటర్ల సందేహాల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో సహకరిస్తున్నారని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశలో నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా పనులు చేపట్టాలని, అర్హులైన ఓటర్ల వివరాలను తుది జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి సూచించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, సంబంధిత ఎన్నికల అధికారులు,తహసీల్దార్లు, బీఎల్ఓలు,మున్సిపల్ అధికారులు,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, సిపిఓ రవీందర్, ఇంటర్మీడియట్ అధికారిణి కల్పన, యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# లాభాలు ఎప్పుడు చెబుతారు..వాటా ఎప్పుడు ఇస్తారు..

**- సింగరేణి కార్మికుల కష్టమంటే విలువ లేదా..**

**- టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి..**

**గోదావరిఖని, జనంసాక్షి :**



ప్రాణాలు ఫణంగా పెట్టి సింగరేణి కార్మికులు గత సంవత్సరం సాధించిన లాభాల వివరాలను తక్షణమే వెల్లడించ కుంటే ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అన్నారు. సోమవారం గోదావరిఖని ఏరియా వర్క్‌షాప్ ఆవరణలో కార్మికులనుద్దేశించి వారు మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు గడిచిందని, ఇప్పటివరకు గత సంవత్సరం లెక్కలు చెప్పకపోవడం సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం దివాలాకోరు విధానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. దసరా పండుగలోపు లాభాల వాటాను చెల్లించడం సాంప్రదాయంగా కొనసాగు తున్నదని పేర్కొన్నారు. మరో పక్షం రోజులలో దసరా పండుగ ఉన్నందున తక్షణమే సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి,36% లాభాల వాటాను కార్మికులకు పంచాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు, మంత్రులు చొరవ చూపి ముఖ్యమంత్రితో సంప్రదించాలని, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా చెప్పుకునే నాయకులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారని వారు విమర్శించారు. అనంతరం వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ జనగామ మల్లేష్ ఆధ్వర్యంలో హెచ్ఓడి జితేందర్ సింగ్‌కు లాభాలవాట చెల్లింపుపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్ర అంజయ్య, గడ్డి శ్రీనివాస్, ఎస్.రాజ లింగు, సిహెచ్. మధు కర్‌రెడ్డి,సిహెచ్. కుమార్‌స్వామి,ఎస్.మల్లేష్, కే.రవి, ఏం. భాస్కర్,ఆర్.కిరణ్, కే.రాజు, సిహెచ్. శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

**2025-26 వార్షిక లాభాలను తక్షణమే వెల్లడించాలి..**

సింగరేణి కార్మికులు తమ రక్తాన్ని చిందించి సాధించిన బొగ్గును విక్రయించడం ద్వారా వచ్చిన నికర లాభాలను తక్షణమే ప్రకటించాల ని, అందులో నుండి 36% కార్మికుల వాటాగా చెల్లించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని రెండవ గనిపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాస్తవ లాభాలపై వాటా చెల్లించిన వివరాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లాభాల వాటా ప్రకటించిన దాంట్లో సగం మాత్రమే చెల్లించారని లెక్కలను వెల్లడించారు. గడిచిన రెండేళ్లలో కార్మికులు సాధించిన బొగ్గు విక్రయం ద్వారా వచ్చిన డబ్బులలో 6 వేల కోట్ల రూపాయలను సంస్థ అభివృద్ధి కోసం పక్కన పెట్టామని చెప్పి, వాటి వివరాలు అనేక అనుమానాలకు దారితీస్తున్నదని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు నిర్వహించకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. లాభాల వాటా తేదీని తక్షణమే ప్రకటించకుంటే సింగరేణి కార్పొరేట్ కార్యాలయంతో పాటు ప్రజాభవన్‌ను ముట్టడించడానికి వెనకాడేది లేదని హెచ్చరించారు. అనంతరం గని మేనేజర్‌కు టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.

# సింగరేణి కార్మికులకు వాస్తవ లాభాల్లో 40శాతం వాటా ఇవ్వాలి

**- రూ.59 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి..**

**- గనుల అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన ఏఐటీయూసీ..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి కాలరీస్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ–గుర్తింపు సంఘం) ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి ఆర్జీ–1 ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్లు మరియు ఓసీపీ–5లలో అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. 1963లో ఏఐటీయూసీ అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు అమరజీవి కామ్రేడ్ టి.బి. విఠల్‌రావు నాయకత్వంలో బోనస్ చట్టం (పిఎల్ఆర్) సాధించి, అప్పట్లో రూ.300తో ప్రారంభమైన బోనస్ ను నేడు 2025–26 నాటికి రూ.1,10,250 వరకు తీసుకురావడంలో కార్మిక ఉద్యమాల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, అందులో 40శాతం వాటాను కార్మికులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు.గనుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు, పనిముట్లు, భద్రతా సామగ్రిని ఎలాంటి జాప్యం లేకుండా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.సరైన భద్రతా పరికరాలు లేకుండా కార్మికులతో పనులు చేయించడం ప్రమాదకరమని, సంస్థ యాజమాన్యం దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.





తెలంగాణ జెన్కో సంస్థ నుంచి సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మిక ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న సంఘాల వైఖరిని కార్మికులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.కార్మికుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించకుండా, మెమోరాండంలో పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు సంకె అశోక్, బోగ సతీష్ బాబు,గండి ప్రసాద్, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, పి.విజయలక్ష్మి, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, బిట్టి వెంకటేశ్వర్లు, దాసరి అనిల్, అటికేటి రాజు, ఉప్పులేటి తిరుపతి,అజీం, ఎర్రవెల్లి రాజయ్య, పి.రవి, సానా జలపతి, పర్లపెల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి..

**- విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్‌రావు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి రామగుండం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశానుసారం, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ సీహెచ్.శ్రీనివాస్ దేశానుసారం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్‌రావు మాట్లాడారు.టూ వీలర్ నరిపేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.రాంగ్ రూట్లో వెళ్లరాదని,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని,త్రిపుల్ రైడింగ్ చేయరాదని,రోడ్డుమీద వాహనాలు పార్కు చేయరాదని,యాక్సిడెంట్ కేసులు ఎక్కువ అవుతున్నాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మద్యం తాగి వాహనం నడపరాదని, నడిపినచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.మైనర్లకు వాహనం ఇవ్వరాదని,ఇచ్చినచో వాహన యజమాని పై కేసు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలను వెంట తెచ్చుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐ.రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ప్రజల సహకరించాలి..

**- పిల్లల మొబైల్ వినియోగంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి..**

**- అనుమానాస్పద కార్యకలాపాలపై 112కు సమాచారం ఇవ్వాలి..**

**- గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్..**

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సప్తగిరికాలనీలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పోలీసులు కాలనీలోని ఇళ్లను తనిఖీ చేసి నివాసితుల వివరాలను పరిశీలించడంతో పాటు,నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కాలనీవాసులతో మాట్లాడి శాంతిభద్రతలు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు 65 వాహనాలు, 6 ఆటోలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు.సరైన ధ్రువపత్రాలు లేని 15 వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.సంబంధిత వాహనదారులు సరైన ధ్రువపత్రాలను సమర్పించిన అనంతరం నిబంధనల ప్రకారం వాహనాలను అప్పగిస్తామని, ధ్రువపత్రాలు సమర్పించని పక్షంలో చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లను వినియోగించే విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలు తల్లిదండ్రులకు తెలియకుండా మొబైల్ ఫోన్లకు లాక్‌లు ఏర్పాటు చేసుకోవడం, ప్రత్యేక గదుల్లోకి వెళ్లి ఎక్కువ సమయం ఫోన్‌లో మాట్లాడటం, రీల్స్ లేదా ఇతర ఆన్‌లైన్ కంటెంట్‌ను వీక్షించడం వంటి అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను బాధ్యతాయుతంగా పర్యవేక్షిస్తూ, వారికి సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. కాలనీలో,పరిసర ప్రాంతాల్లో గంజాయి,మాదకద్రవ్యాలు,ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు అనుమానం కలిగితే ప్రజలు భయపడకుండా వెంటనే 112కు సమాచారం అందించాలని ఏసీపీ సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకుండా, వాటి నియంత్రణలో పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.ఇళ్లను అద్దెకు ఇచ్చే యజమానులు అద్దెదారుల పూర్తి వివరాలను తప్పనిసరిగా సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు. అద్దెదారుల గుర్తింపు పత్రాలను పరిశీలించడంతో పాటు, వారి వృత్తి, స్వస్థలం తదితర వివరాలను తెలుసుకుని రికార్డుగా ఉంచుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నంబర్ ప్లేట్ లేకుండా లేదా అనుమానాస్పదంగా వాహనాలపై సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు.అయితే వారితో వాగ్వాదానికి దిగకుండా, వారు ఎవరిని కలవడానికి వచ్చారు, ఏ పని కోసం వచ్చారు, వాహనానికి నంబర్ ప్లేట్ ఎందుకు లేదనే వివరాలను తెలుసుకుని,అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే చలాన్లకు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. కాలనీలో స్వీయ రక్షణ కోసం, నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు పోలీసులతో ప్రజలు సమన్వయంతో పనిచేయాలని,తమ పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అక్రమ కార్యకలాపాలు కనిపిం చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్ర ॅసేనారెడ్డి, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు మనోహర్, సంధ్యారాణి,రాజశేఖర్, అనూష,ఎన్‌టీపీసీ ఎస్ఐ వెంకట్, రామగుండం ఎస్ఐ హరిశేఖర్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్, కార్పొరేటర్ గడ్డం శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు చిరస్మరణీయుడు 'కాకా' వెంకటస్వామి..

## రామగుండ నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కార్మికులకు, రామగుండం నగర ప్రజలకు కేంద్ర మంత్రివర్యులు జి.వెంకటస్వామి చిరస్మరణీయు డని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. జి.వెంకటస్వామి జయంతి పురస్కరించుకొని సోమవారం జిఎం కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండంపై కాకా అంతులేని ప్రేమాభిమానాలు చూపేవారని అన్నారు. దివాళా తీసి బిఐఎఫ్ఆర్ బారిన పడిన సింగరేణి సంస్థకు రూ.400 కోట్ల మారటోరియం ఇప్పించి కంపనీ మూతపడకుండా కాపాడడంతో పాటు సింగరేణి కార్మికులకు కూడా పెన్షన్ అమలులోకి రావడానికి ఆయన కృషి చేశారని అన్నారు.అలాగే స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించాలనే ఆలోచనతో మూత పడిన ఎఫ్‌సిఐ కంపనీని పునరుద్ధరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు.పేదలు, దళితులకు అండగా ఉంటూ దేశంలో వారికి ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించేవారని, పార్లమెంట్‌లో కూడా నిలదీసేవారని అన్నారు. నిత్యం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిబద్దత తో పని చేసిన ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేనిదని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కోసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎఇ అన్వేష్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ రవితేజ,పలువురు కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.

**పార్టీలతో నిమిత్తం లేకుండా అభివృద్ధి: మహంకాళి స్వామి..**

పార్టీలతో నిమిత్తం లేకుండా అన్ని డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 32వ డివిజన్‌లో ఎన్‌టిపిసి, సిఎస్. ఆర్ నిధులు రూ.20.00 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ తోట మమత కుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిపిసి సంస్థకు భూములను ధారాదత్తం చేసి ఉపాధి కోల్పోయిన అలాగే కాలుష్యం బారిన పడి క్యాన్సర్ వంటి వ్యాధులకు గురవుతున్న ప్రభావిత ప్రాంతాల ప్రజల సంక్షేమానికి వెచ్చించాల్సిన సిఎస్ఆర్ నిధులు గత ప్రభుత్వాల హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట ప్రాంతాలకు తరలించుకొని వెళ్లారని ఆరోపించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంఎల్ఎ రాజ్‌ఠాకూర్ చొరవతో ప్రస్తుతం సిఎస్ఆర్ నిధులు ఇక్కడ ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు.తమ పదవీ కాలం పూర్తయ్యే లోపు ప్రతి వీధికి అన్ని మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెంగళబాపు, గట్ల రమేష్ నాయకులు,మడిపెల్లి మల్లేష్, భరత్,అభిషేక్ నగర పాలక సంస్థ ఎఇ మీర్ తదితరులు పాల్గొన్నారు. రోడ్లు చిరకాలం మన్నికగా ఉండేలా నాణ్యతలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.నలభయ్ ఏడవ డివిజన్ కేశవనగర్‌లో స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో డి ఎంఎఫ్‌టి నిధులు రూ.30.00 లక్షల అంచనా వ్యయంతో టిసిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము పర్యటించినప్పుడు ఇక్కడి దుర్భర పరిస్థితులను గమనించి ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. ఆయన వెంటనే రూ 50.00 కోట్లు మంజూరు చేయించడంతో పనులు ప్రారంభించామని అన్నారు.మరో ఆరు నెలలలో ఈ ప్రాంతంలో మౌళిక వసతులకు సంబందించి ఏ సమస్యా లేకుండా పరిష్కరిస్తామని అన్నారు.కేశవనగర్‌లో నీటి ప్రెజర్ తక్కువగా ఉన్న విషయం తమ దృష్టికి వచ్చిందని కొత్త పైప్ లైన్లు వేసి పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా,చిదురాల నాగరాజు, నగర పాలక సంస్థ ఎఇ మీర్, తదితరులు పాల్గొన్నారు.

# సుద్దులం పంచాయతీలో 'భర్త' పెత్తనం!

- సర్పంచ్ భర్తపై తీవ్రమైన ఆరోపణలు.. వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ కలెక్టర్‌కు ఫిర్యాదు
- తీర్మానాల మార్పు, ఆర్థిక లావాదేవీల్లో జోక్యంపై విచారణకు డిమాండ్
- వీడియోలు, ఫొటోలు, పత్రికా కటింగ్‌లతో పెన్‌డ్రైవ్ సమర్పణ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 జనం సాక్షి:**
నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దులం గ్రామ పంచాయతీలో సర్పంచ్ భర్త తీనేటి లక్ష్మణ్ రెడ్డి జోక్యంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. సర్పంచ్ హేమలత రెడ్డి భర్త తినేటి లక్ష్మణ్ రెడ్డి ఎన్నికైన ప్రజాప్రతినిధి కాకపోయినా పంచాయతీ పరిపాలన, తీర్మానాలు, ఆర్థిక లావాదేవీలు, అభివృద్ధి పనులు, సిబ్బంది వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

**తీర్మానాలపైనా 'జోక్యం' ఆరోపణ**
పంచాయతీ బాడీ సమావేశంలో వార్డు సభ్యుల సమక్షంలో ఒక అంశంపై తీర్మానం చేసిన తర్వాత, అందుకు భిన్నంగా మరో తీర్మానం రూపొందించి పంచాయతీ కార్యదర్శిపై ఒత్తిడి తెచ్చి అధికారులకు పంపించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల అంశంపై తీర్మానం చేయకపోయినా తీర్మానం చేసినట్లు కాపీ జారీ చేసినట్లు ఆరోపించారు.

**వార్డు సభ్యులకు బెదిరింపులు**
పంచాయతీ ఆవరణలో వార్డు సభ్యులను ఉద్దేశించి తీవ్ర అసభ్య పదజాలంతో మాట్లాడటంతో పాటు "బట్టలిప్పి కొడతా", "చెప్పుతో కొడతా" అంటూ బెదిరించినట్లు ఆరోపించారు. గ్రామసభలో "ఏఃఅ తీసుకొచ్చి బొంద పెడతా" అంటూ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఉపసర్పంచ్‌పై దాడి ఆరోపణ**
ఉపసర్పంచ్ చెవిటి నరేష్‌ను కులం పేరుతో దూషించి, చంపేస్తామని బెదిరించినట్లు ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూడా ఉపసర్పంచ్‌పై దాడి చేసినట్లు పేర్కొంటూ ఘటనకు సంబంధించిన వీడియోను పెన్‌డ్రైవ్‌లో సమర్పించినట్లు తెలిపారు.

**నిధులపై అనుమానాలు**
పంచాయతీ వస్తువుల కొనుగోళ్లు, సేవలకు సంబంధించిన చెల్లింపుల్లో నిబంధనలు పాటిస్తున్నారా? అనే అనుమానాలను వ్యక్తం చేశారు. సుమారు రూ.60 వేలతో చేపట్టిన ఐమాక్స్ లైట్ల మరమ్మతులు కొద్ది కాలానికే పనిచేయకుండా పోయాయని, దీనిపై బిల్లులు, వర్క్ ఆర్డర్లు, చెల్లింపులు, పనుల నాణ్యతపై సాంకేతిక, ఆర్థిక ఆడిట్ నిర్వహించాలని కోరారు.

**సిబ్బందిపైనా ఒత్తిడి...?**
పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ ఇంటికి పిలిపించి అక్కడే హాజరు సంతకాలు చేయిస్తున్నారనే ఆరోపణలు చేశారు. పంచాయతీ సిబ్బంది రవి వ్యక్తిగత బ్యాంకు ఖాతా, ఫోన్‌పే లావాదేవీలను కూడా విచారించాలని కోరారు.

**ఆధారాలతో కలెక్టర్‌కు ఫిర్యాదు**
ఆరోపణలకు సంబంధించిన వీడియోలు,



ఫొటోలు, పత్రికా కటింగ్‌లు, సర్పంచ్ భర్త అధికారిక సమావేశాల్లో పాల్గొన్నట్లు చూపించే చిత్రాలను పెన్‌డ్రైవ్‌లో సమర్పించినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. పంచాయతీ రికార్డులు, తీర్మాన పుస్తకాలు, బిల్లులు, వోచర్లు, క్యాష్‌బుక్, బ్యాంకు లావాదేవీలు, మస్టర్ రోల్స్, సిబ్బంది వాంగ్మూలాలను పరిశీలించి స్వతంత్ర ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని కోరారు. ఆరోపణలు విచారణలో నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు ఫిర్యాదుదారులు, వార్డు సభ్యులు, సాక్షులపై ఎలాంటి బెదిరింపులు, కక్షసాధింపు జరగకుండా రక్షణ కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ పిర్యాదు కార్యక్రమం లో సుద్దులం ఉప సర్పంచ్ చెవిటి నరేష్, వార్డు సభ్యులు దొడ లక్ష్మి, లక్కం మనోజ్, కోటగిరి హారిక, వాల్గోట్ లక్ష్మి, బానగారి భూషణ్ రెడ్డి, కల్లెడ సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## కొండపాక లో అక్రమ మానేరు ఇసుక రవాణాకు పోలీసుల అడ్డుకట్ట: ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక అక్టోబర్ 5.(జనంసాక్షి)**
వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో మానేరు వాగు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న కొంతమంది గ్రామస్తులు గ్రామ సమీపంలోని మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కు సమాచారం అందింది. వెంటనే ఎస్ఐ అవుల తిరుపతి తన సిబ్బందితో కలిసి కొండపాక మానేరు వాగు వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్తులు అక్రమంగా ఇసుక ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలించేందుకు ఉపయోగిస్తున్న మార్గాన్ని గుర్తించి, జేసీబీ సహాయం ఆ మార్గంలో కందకం ఏర్పాటు చేసి, ట్రాక్టర్లు రాకపోకలు సాగించకుండా చర్యలు చేపట్టారు. దీంతో కొండపాక వాగు నుండి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయడం జరిగింది. ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ పోలీసులచే ఏర్పాటు చేసిన అడ్డంకులను ఉల్లగించితే ఎవరైనా ఎంతటి వారైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే, వారిపై చట్టపరంగా శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించలేదని స్పష్టం చేశారు.



## రాష్ట్ర స్థాయి యస్.జి.ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

### పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 05 (జనంసాక్షి) :**
పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో 7వ తరగతికి చెందిన సి.హెచ్. అన్విక్ష్ నందన్ అండర్ 14 విభాగంలో, 10వ తరగతికి చెందిన బి. సుకీర్త్ అండర్ 17 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావుతో పాటు డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, కె. హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, భవానీ, వ్యాయామ ఉపాధ్యాయులు యస్. రాజు, యం. సాగర్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 9న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

**పెద్దపల్లి,అక్టోబర్ 05(జనంసాక్షి) :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 9వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేకే ఎంటర్ప్రైజెస్. సంస్థలో మొత్తం 40 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఇందులో సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్లు 10 పోస్టులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్/సేల్స్ ఆఫీసర్స్ 30 పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాల పని ప్రదేశం పెద్దపల్లి ప్రాంతంలో ఉంటుందని పేర్కొన్నారు. సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్ పోస్టులకు మెకానికల్/ఎలక్ట్రికల్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన పురుష అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.15,000 వేతనం అందజేస్తారని తెలిపారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ పోస్టులకు ఎస్ఎస్-సీ/ఇంటర్/డిగ్రీ/ఎంబీఏ విద్యార్హతలు కలిగిన పురుషులు, మహిళలు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.20,000 వేతనం అందజేస్తారని జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 9వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్, విద్యార్హతల జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువీకరణ పత్రం (ఉంటే)తో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం (ఐ డి ఓ సి) మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 233, పెద్దకల్వల, పెద్దపల్లిలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు 8985336347, 8121252443 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పెంచికల్ పేట్ గ్రామంలోని 6,7,8వ వార్డులో విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

**కమాన్‌పూర్,అక్టోబర్ 05(జనంసాక్షి) :**
పెంచికల్ పేట్ గ్రామంలోని 6,7,మరియు 8వ వార్డులో గతంలో ఏర్పాటు చేసిన 25 కేవీ సింగిల్ ఫేజ్ డీటీఆర్ (డి టి ఆర్) గత మూడు నెలలుగా సరిగా పనిచేయక పోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర విద్యుత్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డీటీఆర్ సక్రమంగా పనిచేయకపోవడం తో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతూ, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్‌పై ఆధారపడే గృహ అవసరాలు, చిన్న



వ్యాపారాలు మరియు ఇతర పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టీచుకోవడంలేదు ఇకనైనా అధికారులు స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలనీ ఈ సమస్యను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిశీలించి, 25 కేవీ డీటీఆర్‌ను మరమ్మతు చేయడం లేదా అవసరమైతే కొత్త డీటీఆర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను సక్రమంగా పునరుద్ధరించాలని 6,7మరియు 8 వ వార్డు ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉచిత చెస్ట్ సర్వే క్యాంప్ కు విశేష స్పందన



**మంథని, అక్టోబర్ 05, (జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో సోమవారం ఉచిత చెస్ట్ సర్వే క్యాంపు నిర్వహించారు. తమ్మిచేరు కట్ట పిల్లల పార్క్ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రంలో ఈ క్యాంపుకు విశేష స్పందన లభించినట్లు కౌన్సిలర్లు పెంటరి రాజు, నూకల కమల్ లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన క్యాంపులో విశేష సంఖ్యల ప్రజల చెస్ట్ ఎక్రే టెస్టులు చేయించుకున్నారని వాడు తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ క్యాంపు 110 మంది టెస్టులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధురి, ఎం ఎల్ హెచ్ పి లు ఆర్ శ్రావణి, జి అనూష, హెల్త్ అసిస్టెంట్ లు దామోదర్, స్వామి, హెచ్ఈఓ శ్రీనివాస్, ఏఎన్ఎంలు డి. రమ, సంధ్య, వి. అనురాధ, పి. రేవతి, ఏ. స్వరూప రాణి, బి. రాధ తదితరులు పాల్గొన్నారు.

# సేవా మార్గంలో తోట రాజారాం దంపతులు

## దుర్గామాత ఉత్సవ విగ్రహానికి రూ.50 వేల విరాళం

**మల్లాపూర్ అక్టోబర్ 05 ( జనంసాక్షి)**
సేవ చేయాలంటే పదవి అవసరం లేదు.. సంపాదించిన దాంట్లో కొంత సమాజానికి తిరిగి ఇవ్వాలనే మంచి మనసుంటే చాలు అని నిరూపిస్తున్నారు మల్లాపూర్ మండలానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు తోట రాజారాం-సరస్వతి దంపతులు.
మల్లాపూర్ మండలంలో ఇండియన్ గ్యాస్ సంస్థకు సంబంధించిన సేవా రంగంలో సుపరిచితులుగా ఉంటూ, అనేక సామాజిక, సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. తాజాగా దసరా నవరాత్రుల సందర్భంగా నిర్వహించే దుర్గామాత ఉత్సవాలకు రూ.50 వేల విలువైన ఉత్సవ విగ్రహాన్ని అందించడం ద్వారా మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.
కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా.. గ్రామంలో వైకుంఠ రథం, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు ఫర్నిచర్, క్రీడాకారులకు, టోర్నమెంట్లకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ××, పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేదోడువాదోడుగా నిలుస్తున్నారు.

**కుమారుడి జ్ఞాపకమే.. సేవకు స్ఫూర్తి**
జీవితంలో తీరని విషాదాన్ని ఎదుర్కొన్న తోట రాజారాం?సరస్వతి దంపతులు తమ కుమారుడి మరణం తాలూకు విషాదాన్ని గుండెల్లో దాచుకుని, ఆయన జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నారు.



కుమారుడి పేరును సేవా కార్యక్రమాల ద్వారా చిరస్థాయిగా నిలపాలనే సంకల్పంతో పలు సామాజిక కార్యక్రమాలకు సహకరిస్తున్నారు. "మనిషి జీవితం శాశ్వతం కాదు.. కానీ మనం చేసే సేవ, మనం నాటిన మంచితనం మాత్రం ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలుస్తుంది" అన్న భావనతో వారు ముందుకు సాగుతున్న తీరు పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

**మల్లాపూర్‌లో సేవకు మరో పేరు,, తోట రాజారామ్ దంపతులు,**
మల్లాపూర్ మండలంలోని తోట రాజారాం సరస్వతి దంపతులు తెలియని వారు అరుదనే చెప్పవచ్చు ఆపద లో ఉన్నవారికి అండగా నిలవడం, విద్యార్థులకు సహాయం చేయడం, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందించడం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరించడం వంటి సేవ కార్యక్రమాలతో వారు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు, దుర్గామాత ఉత్సవ విగ్రహానికి రూ 55000 వేల విలువైన విరాళం అందించడం వారి దాతృత్వానికి మరో నిదర్శనం, తమ కుమారుడి జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల రూపంలో కొనసాగిస్తూ, వ్యక్తిగత విషాదాన్ని సామాజిక సేవగా మలుచుకుంటున్న ఈ దంపతుల సేవా స్ఫూర్తి కి మల్లాపూర్ మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు,
సేవకు చిరునామాగా,, మంచితనానికి ప్రతిరూపముగా,, కుమారుడి జ్ఞాపకాలకు నిలువెత్తు సాక్షంగా,, తోట రాజారాంబిసరస్వతి దంపతుల సేవా ప్రయాణం కొనసాగుతుంది

# 12, 13వ వార్డుల్లో కొత్తగా విద్యుత్ దీపాల ఏర్పాటు

**కమాన్‌పూర్, అక్టోబర్ 05, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 12, 13వ వార్డుల్లో సోమవారం గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లుగా వీధి దీపాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు లైట్ల ఏర్పాటు ఊరటనిచ్చింది. కమాన్‌పూర్ ట్రాన్స్‌కో సిబ్బంది లైన్‌మెన్ ఓదెలు ఆధ్వర్యంలో ఆయా వార్డులకు కొత్తగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి స్ట్రీట్ లైట్లను వెలిగించారు. రాత్రివేళల్లో చీకటితో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ట్రాన్స్‌కో ఏఈతో పాటు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు సభ్యుడు గోడిశెల లింగస్వామి, 13వ వార్డు సభ్యుడు తూటి రాజు, ట్రాన్స్‌కో, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు

**కమాన్ పూర్, అక్టోబర్ 05, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం, రొంపికుంట, నాగారం గ్రామాల్లో సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పలువురు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి, ధైర్యం చెప్పి, మృతుల కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వివరాల్లోకి వెళ్ళితే.. కమాన్ పూర్ మండల కేంద్రంలోని కిష్టంపల్లెకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అంబీరు రవి కాలు ఇన్ఫెక్షన్ బాధపడుతుండగా వారిని, బోనాల మల్లయ్య అలియాస్ ( రెడ్డి ) ఆసుపత్రిలో నడుము చికిత్స పొంది ఇంటికి రాగ వారిని, నాయిని శ్రీహరి అనారోగ్యంతో బాధపడితుందగా వారిని పరామర్శించి, ధైర్యం చెప్పారు. గుండారం గ్రామానికి చెందిన రాచకొండ రామాంజనేయులు అలియాస్ (అనిల్ ) దశ దిన కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులుర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రొంపికుంట గ్రామానికి చెందిన తౌట రాయమల్లు, ఎండి. అజ్మత్ అలీ, తోగరి ఆశలు, వేముల రాజేందర్, నాగారం గ్రామానికి చెందిన ఉప్పరి లచ్చమ్మ లు ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలు వేసి, నివాళులుర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగారం గ్రామంలో పోగుల మల్లికార్జున్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

### శ్రీకృష్ణ యాదవ సంఘం మండల కమిటీ ఎన్నిక

**ఇల్లంతకుంట, అక్టోబర్ 5 (జనంసాక్షి):**
ఇల్లంతకుంట మండల శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మండల కేంద్రంలోని శ్రీరాజ రాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, యాదవ కుల బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్లపల్లె గ్రామానికి చెందిన ఓరుపుల రాములు యాదవ్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పయ్యావుల



బాలరాజు సిరికొండ, ప్రధాన కార్యదర్శిగా బోలవేణి అజయ్ తిప్పాపూర్, కార్యదర్శిగా జుర్రు రాజయ్య వెల్జిపూర్, క్యాషియర్‌గా మల్యాల రాజశేఖర్ అనంతారం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దొరగొల్ల కొమురయ్య సోమారంపేట, దుగ్యాని కుంటయ్య రేపాక, తూముల మహేష్ పెద్దలింగాపూర్, నరిగే శ్రీనివాస్ వెల్జిపూర్, దారవేణి ఎల్లయ్య వెంకట్రావుపల్లెలను, ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ యాదవ సంఘం అభివృద్ధికి, కుల బంధువుల సంక్షేమానికి కృషి చేయాలని సమావేశంలో ఆకాంక్షించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను యాదవ సంఘం నాయకులు, కుల బంధువులు అభినందించారు.




# విద్యార్థినులకు శానిటరీ న్యాప్కిన్స్ పంపిణీ

**ఎడపల్లి, అక్టోబర్ 5 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినుల అవసరార్థం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, రాజేంద్రనగర్ చింతమనేని శ్రీనివాస్ 600 ప్యాకెట్ల శానిటరీ న్యాప్కిన్స్‌ను ఉచితంగా అందజేశారు.
ఈ న్యాప్కిన్స్‌ను సోమవారం పాఠశాలలో విద్యార్థినులకు పంపిణీ చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేములపల్లి రవికుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుష్మ, ఉపాధ్యాయురాలు శోభారాణి మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

**మంథని, అక్టోబర్ 05, ( జనంసాక్షి ) :**
వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటవీ శాఖ మంథని రేంజ్ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వన్యప్రాణుల సంరక్షణపై క్విజ్ నిర్వహించి, అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బందితో సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. యువతలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై బాధ్యతాయుతమైన భావన పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని అటవీ శాఖ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోశయ్య, డిప్యూటీ రేంజ్ అధికారి పి. దేవదాస్, సెక్షన్ అధికారులు మంగీలాల్, రవి, షా ఖాన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులకు శనివారం అమావాస్య సందర్భంగా అన్ని ఏర్పాట్లు

## చైర్మన్ చిలుక రవి

**ఎడపల్లి, అక్టోబర్ 5 ( జనంసాక్షి ) :**
ఈనెల 10వ తేదీన శనివారం అమావాస్య పురస్కరించుకొని దక్షిణ భారత దేశంలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అని ఆలయ కమిటీ చైర్మన్ చిలుక రవి స్పష్టం చేశారు. సోమవారం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ చిలుక రవి, ఆలయ కార్య నిర్వహణ అధికారి గింజుపల్లి వేణుతో కలిసి మాట్లాడారు. ఈనెల 10వ తేదీన శనివారం అమావాస్యను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారి సౌకర్యార్థం అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పోలీసుల సహకారంతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు వైద్యాధికారుల సైతం అందుబాటులో ఉండడం జరుగుతుందని అందువల్ల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని చైర్మన్ చిలుక రవి కోరారు.



# చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

## వామపక్ష పార్టీల డిమాండ్



**బోధన్, అక్టోబర్ 5 ( జనంసాక్షి ) :**
భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బోధన్ ఆర్డీవో కార్యాలయం ఎదుట వాపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయాధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల ప్రతినిధులు శంకర్ గౌడ్, వరదయ్యలు మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని, భారత చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగిస్తుందని ఈ తొలగింపు ప్రక్రియ అధికార బిజెపి పార్టీకి ఉపయోగపడుతుందని వారు విమర్శించారు. భారత ఎన్నికల కమిషనర్ మోడీ అమిత్ షాల కనుసైగల్లో పని చేస్తున్నాడని ఆరోపించారు. బీహార్, పశ్చిమబెంగాల్ లో సర్ ప్రక్రియ ద్వారా బిజెపి వ్యతిరేక ఓట్లను పెద్ద ఎత్తున తొలగించారని, ఆధారాల తోటి సుప్రీంకోర్టులో బాధితులు పిటిషన్ లు వేశారని గుర్తు చేశారు. గతంలో సర్ ప్రక్రియ జరిగిన ఇంత పెద్ద ఎత్తున ఎన్నికల కమిషన్ మీద ఆరోపణలు విమర్శలు రాలేదని నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయని అన్నారు.భారత ప్రజల ఓట్లను తొలగించడం అంటే వారి ఆత్మను తొలగించడమే అవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టు సర్ ప్రక్రియపై విచారణ కమిటీ వేసిందన్నారు. ఈ నేపథ్యంలో భారత చీఫ్ ఎన్నికల కమిషనర్ తక్షణం రాజీనామా చేయాలని వారుడిమాండ్ చేశారు .దేశవ్యాప్తంగా ఢిల్లీ ,ముంబై కేంద్రంగా సర్ ప్రక్రియ నిలిపివేయాలని ఆందోళనలు జరుగుతున్నాయని యువత పెద్ద ఎత్తున ఉద్యమిస్తుంది అని ఉద్యమాలను దృష్టిలో పెట్టుకొని సర్ ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని వామపక్ష పార్టీ నేతలు డిమాండ్ చేశారు .కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని నియంతృత్వ పద్ధతిలో వ్యతిరేక ఓట్లను తొలగించి శాశ్వతంగా అధికారంలో కొనసాగడానికి కుట్రలో కుయుక్తులు పన్నుతున్నాయని విమర్శించారు. ఎల్లకాలం నియంత పాలన కొనసాగదని గుర్తు చేశారు. సర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ప్రజా తిరుగుబాటు వస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఏశాల గంగాధర్ ,గంగాధరప్ప, సాయా గౌడ్, బండారి గంగాధర్, పత్రి ఎల్లయ్య, జంగం గంగాధర్, గోపి, సుల్తాన్ సాయిలు, గంగామణి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 6 ఫిర్యాదులు

### హాజరు 16 చివరి వరకు ఉన్నది 7 గురే

**మల్యాల అక్టోబర్ 5 (జనంసాక్షి)**
మల్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.గంట వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నోడల్ అధికారి ఎంపీడీవో తో కలిపి 16 మంది హాజరైనట్టుగా తెలిపిన కార్యక్రమం చివరి వరకు 7 అధికారులు మాత్రమే అందుబాటులో ఉన్నారు.అదనపు పనులు ఉండటం వల్ల కొంతమంది కార్యక్రమం మధ్యలోనే వెళ్లినట్లుగా ఎంపీడీవో తెలిపారు.ప్రజల సమస్యలు మండల పరిధిలో పరిష్కారాయమయ్యే దిశగా ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు మధ్యలోనే వెళ్లిపోవడంతో వచ్చే అర్జీదారుల పరిస్థితి ఏంటి అన్న సందేహాలు తలెత్తుతున్నాయి.

**ప్రజాపాలన ధరకాస్తు ఆన్లైన్లో నమోదు కాలేదు అంటూ ఫిర్యాదు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీ ల కోసం తీసుకున్న అర్జీలలో జనవరి 2వ తేదీ 2024లో తాను కూడా అర్జీ చేసుకొని రసీదు తీసుకున్నానని కానీ ఇప్పుడు తమ అర్జీ ఆన్లైన్లో లేదని పథకాలలో తమను పరిగణించడం లేదని పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో 6 ఫిర్యాదులు వచ్చాయని నోడల్ అధికారి స్వాతి తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి,ఎమ్మార్వో శ్రీనివాస్,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆపన్నహస్తం

### రూ.20,500 ఆర్థిక సాయం..

### కుటుంబ సభ్యులకు ఓదార్పు

ఇల్లంతకుంట, అక్టోబరు 5 (జనంసాక్షి):
పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన ఒరగంటి దేవయ్య కుమారుడు అనిల్ మృతి చెందడంతో విషాదంలో ఉన్న కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ జుట్టు శేఖర్, గ్రామ పెద్దలు పరామర్శించి ఓదార్చారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామస్థుల నుంచి తమకు తోచినంత మేరకు ఆర్థిక సహాయం సేకరించారు. సేకరించిన రూ.20,500 మొత్తాన్ని సోమవారం అనిల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు తోచిన సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనోహర్‌రెడ్డి, ఒరగంటి లక్ష్మయ్య, ఒరగంటి పరశురాములు, ఒరగంటి మహేశ్‌తో పాటు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమక్షంలో బెల్లాల్ సర్పంచ్ రమావత్ రాజు జన్మదిన వేడుకలు



**బోధన్, ఆగస్టు 5 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం బెల్లాల్ గ్రామ సర్పంచ్ రమావత్ రాజు సోమవారం తన జన్మదిన వేడుకలను గ్రామంలోని ప్రైమరీ పాఠశాల విద్యార్థుల సమక్షంలో చేసుకున్నారు. ఈ మేరకు గ్రామస్తులు పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేకును కట్ చేసిన సర్పంచ్ రమావత్ రాజు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమావత్ రాజు మాట్లాడుతూ, విద్యార్థుల ఆప్యాయతతో వారి సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అయితే పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించే విధంగా దృష్టి సారించాలని ఆయన కోరారు. తాను సైతం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడం జరిగిందని మునుముందు పాఠశాల అభివృద్ధి కోసం తన శాయశక్తుల ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ రమావత్ రాజు స్పష్టం చేశారు.

# ఫార్మ్ పాండ్ పనులను ప్రారంభించిన గుంజపడుగు సర్పంచ్

**మంథని, అక్టోబర్ 05, (జనంసాక్షి ):**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఫార్మ్ పాండ్ పనులను శనివారం గ్రామ సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గుంజపడుగు గ్రామంలో వివిజి రాంజీ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫార్మ్ పాండ్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి రైతు తమ పంట పొలంలో ఫార్మ్ పాండ్ నిర్మించుకొని ప్రకృతి వైపరీత్యాలనుంచి ముందు ఉన్న ఎల్ ని నో పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, అదేవిధంగా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని పిలుపునిచ్చారు. ఉపాధి పొందాలని ఎవరికైనా జాబ్ కార్డు కావాలంటే అప్లై చేసుకొని తొందరగా తీసుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. అదేవిధంగా వి బి జి రాంజీ ద్వారా 375 చేసుకోవచ్చని జాబ్ కార్డు ఉన్న ప్రతి ప్రతి ఒక్కరికి 125 రోజుల పని దినాలు దొరుకుతాయని వాటిని వినియోగించుకొని ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవి, వార్డు సభ్యులు సాదుల కళ్యాణి, మేట్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 05 (జనంసాక్షి) :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా మేనేజింగ్ కమిటీకి నూతన కార్యవర్గం ఎన్నికల ద్వారా పూర్తి శాస్త్రీయ పద్ధతిలో ఎంపికైంది. డిప్యూటీ కోఆపరేటివ్ ఆఫీసర్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో చైర్మన్ గా సంగెం లక్ష్మణ రావు, వైస్ చైర్మన్‌గా రాధాకృష్ణారెడ్డి, స్టేట్ ఈసీ మెంబర్‌గా కుందారపు మహేశ్వర్, కోశాధికారిగా గోనె శ్రీనివాస్, చీఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా పెండ్యాల కేశవరెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా రాగి శ్రీనివాస్, రాజిరెడ్డి, కాన్పర్తి మనోహర్ రావు, యూత్ కోఆర్డినేటర్‌గా మొగలోజు రాకేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా కరీంనగర్ జిల్లాలో మానవతా సేవలను మరింత విస్తృతం చేయడంతో పాటు, రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి రెడ్ క్రాస్ సేవలు మరింత చేరువయ్యేలా సమన్వయంతో పనిచేస్తామని, సంస్థ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు సత్యనారాయణ, అస్గర్ అలీ, అజయ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, జాడ కమలాకర్, రగోతం రెడ్డి, పలువురు రెడ్ క్రాస్ సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, లయన్ బద్రేశ్, లయన్ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు మెరుగైన వసతుల కోసమే ఇంటిగ్రేటెడ్ పాఠశాల

## ◆ప్రభుత్వ హయాంలో విద్యకు పెద్దపీట: బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**బోధన్, అక్టోబర్ 5 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం బెల్లాల్లో కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతుల కోసమే నిర్మించడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యకు పెద్దపీట వేస్తున్నారని బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం బెల్లాల్లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలను పనులను పరిశీలించడంతో పాటు గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను సైతం పరిశీలించి వాటి మరమ్మతులకు నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కళాశాలను 100 కోట్లతో నిర్మించడం జరుగుతుందని ఇందులో విద్యార్థులకు సరిపడా అన్ని వసతులను ఏర్పాటు చేయడంతో పాటు అధ్యాపకుల సైతం వసతి సౌకర్యం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేయడంతో పాటు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఆయన అన్నారు. 6 గ్యారంటీలు అమలులో ఇప్పటికే అన్నింటిని పూర్తి



చేయడం జరిగిందని ఇంకా కొత్త పథకాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో అప్పుల ఊబిలో కూరుకుపోయే విధంగా పాలన చేశారని అలాంటి పాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అభివృద్ధి బాటలో నడిపించే విధంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో విజయ కుమారి, తాసిల్దార్ విట్టల్, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏఈ పావని, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దాము, మాజీ అధ్యక్షులు పాషా, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.



## ఘనంగా కాకా వెంకటస్వామి 97వ జయంతి వేడుకలు

### జీవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం..

**చిగురుమామిడి అక్టోబర్ 05(జనంసాక్షి):**
బహుజన నాయకుడు,పేదల ఆశాజ్యోతి, మాజీ కేంద్ర మంత్రి,తెలంగాణ పోరాట యోధుడు స్వర్గీయ గుడిసెల వెంకటస్వామి (కాకా) 97వ జయంతి వేడుకలు చిగురుమామిడి మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.జీవీఎస్ ఫౌండేషన్ నిర్వాహకులు సది కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వాహకులు కేక్ కట్ చేసి,చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో పేదలకు, ప్రయాణికులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,సింగిల్ విండో ఛైర్మన్ చిట్టుమల్ల రవీందర్,ఎస్సై జగదీశ్వర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజ్కుమార్ గౌడ్,సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,హాజరై కాకా వెంకటస్వామి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి,మాజీ సింగిల్ విండో ఛైర్మన్ చిటుమల్ల శ్రీనివాస్,సీపీఐ రాష్ట్ర నాయకులు ముద్రకొల రాజయ్య,గౌరెల పెంపకం సంఘం జిల్లా డైరెక్టర్ ముక్కెర సదానందం,వార్డు సభ్యుడు పోతర్ల శివాంజనేయులు,బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షులు దొంత కర్ణాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల రమేష్,పచ్చిమట్ల జగన్,మచమళ్ళ కిషోర్,సిరవేనీ సంపత్, ముద్రకోల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# సెంట్రల్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ దిష్టిబొమ్మ దగ్ధం

## భవిష్యత్తులో రాహుల్ గాంధీ దేశ ప్రధాని



**ఎడపల్లి, అక్టోబర్ 5 ( జనంసాక్షి ) :**
భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ భారతీయ జనతా పార్టీకి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు మొదట కాంగ్రెస్ నాయకులు మంగళ్ పాడ్ చౌరస్తా నుండి ఎడపల్లి పాత బస్టాండు అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి భారత ఎన్నికల సంఘం కమిషనర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం భారత ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్, తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ నవోదయన్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తాను సొంతంగా సర్వే నిర్వహించి ఇతర పార్టీలకు చెందిన వారి ఓట్లను తొలగించి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఎన్నికల కమిషన్ అంటే తటస్థంగా ఉండాల్సింది పోయి కేవలం బిజెపికి వత్తాసు పలుకుతూ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ ఉపసర్పంచ్ మచ్కూర్ గంగాధర్, ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, నవీన్, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ నవోదయన్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్, వడ్డపల్లి సర్పంచ్ సత్యం, మంగళ్ పాడ్ సర్పంచ్ చేపూరు వీణ శ్రీనివాస్ గౌడ్, ఏఆర్పి క్యాంప్ సర్పంచ్ వినోద్, ఎమ్మెస్సీ ఫారం సర్పంచ్ నోముల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సంజయ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎజాస్, మండల మైనార్టీ అధ్యక్షులు తాహెర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతన్న, నాయకులు జింక లింగం, యాసాడ రాజ్ కుమార్, మనోజ్, ప్రసాద్, చిత్తారి సాయిలు, ఉపసర్పంచ్ లు రామస్వామి, కాకయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం

## నరేంద్ర మోడీ ప్రభుత్వం

**వీణవంక అక్టోబర్ 5 (జనంసాక్షి)**
వీణవంక భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్,అంగన్ మిలన్ సేవ కార్యక్రమంలో భాగంగా వీణవంక మండలంలోని శ్రీరాములపేట, పోతిరెడ్డిపల్లి,వల్బాపూర్, ఎలబాక,వీణవంక మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి,వారి ఆరోగ్యం,పోషణ, విద్యా విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చిన్నారుల ఆరోగ్యం,పోషణ కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ,వినోద, శ్రావణి,సరితలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్,మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం,పోషణ,ప్రాథమిక విద్యకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.
చిన్నారుల భవిష్యత్తు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేందుకు అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని,వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు అన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, నల్లగోని రాజారాం,అమృత ప్రభాకర్,మోటం శ్రీనివాస్,దసారపు అశోక్,కంకల సంతోష్,కూచనపల్లి రాకేష్,ఉడుత కుమార్,దండు హరికృష్ణ,కుమార్,శ్రీనివాస్ రెడ్డి, సంపత్ తదితర స్థానిక బీజేపీ నాయకులు,కార్యకర్తలు,అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు,ఆశా వర్కర్లు,చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ మండలంలో కాంగ్రెస్ గ్రామ శాఖల నూతన కమిటీల నియామకం

**మల్లాపూర్: అక్టోబర్ 05(జనంసాక్షి)**
మల్లాపూర్ మండలంలోని వాల్గొండ, పాత దామరాజ్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల నూతన కమిటీలను నియమించారు. వాల్గొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడిగా లంబాడి పెల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడిగా కటికల గంగాధర్లను నియమించారు. అదేవిధంగా పాత దామరాజ్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడిగా గడ్డం రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆరెల్లి ఎల్లా గౌడ్లను నియమించారు. మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమ య్య ఆధ్వర్యంలో నూతన కమిటీల నియామకం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితు లైన గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లాల



జలపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, ఎం.డి. జమాల్, రోడ్ల రాజారెడ్డి, కిరణ్, కోటగిరి ఆనంద్ గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నూతన గ్రామ శాఖ కమిటీలు గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నాయకులు సూచించారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 5 ( జనంసాక్షి ) :** కరీంనగర్ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేశారు.కరీంనగర్ రూరల్ ఎస్సై ఎ. లక్ష్మారెడ్డి తన సిబ్బందితో కలిసి రూరల్ మండల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను కరీంనగర్ వైపు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.

ఈ క్రమంలో ముగ్దుంపూర్ వద్ద ఒక ట్రాక్టర్, దుర్శేడు వద్ద రెండు ట్రాక్టర్లు, లారీ అసోసియేషన్ సమీపంలో మరో ట్రాక్టర్ను పోలీసులు పట్టుకున్నారు.

పట్టుబడిన ట్రాక్టర్లకు సంబంధించి యజమానులు/డ్రైవర్లుగా గొబ్బల విశ్వనాథరెడ్డి, గొబ్బల విలాసరెడ్డి, దాసరి సంపత్, వీర్ల సంపత్, సప్పట్ల సంపత్, పున్న గంగరాజు, దాసరి శ్రీనివాస్ తదితరులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారు ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అంగీకరించినట్లు పేర్కొన్నారు.

నాలుగు ట్రాక్టర్లను పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమానులు మరియు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం వారిపై కేసులు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడకుండా ఉండేందుకు సంబంధిత వ్యక్తులపై కరీంనగర్ రూరల్ తహసీల్దార్ వద్ద బైండోవర్ చర్యలు చేపట్టనున్నట్లు ఏ నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏ నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ రూరల్ తెలిపినాడు మండల పరిధిలో ఎంతటి వారైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా, అక్రమ విక్రయాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఇన్స్పెక్టర్ తెలిపారు.












## కొండగట్టులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

**మల్యాల అక్టోబర్ 5 (జనం సాక్షి)** ముత్యంపేట గ్రామ పంచాయతీ కారోబార్ మరియు సిబ్బంది సోమవారం శానిటైజేషన్ పనుల మీద వెళ్లిన సమయంలో దిగువ కొండగ బస్టాండ్ వెనుక ఖాళీ ప్రదేశంలో ఒక గుర్తుతెలియని పురుష వ్యక్తి (65?70) మృతదేహం ఉన్నట్లు గుర్తించి.పోలీసులకు సమాచారం అందింరని,స్థానికుల సమాచారం ప్రకారం,మృతుడు కొండగట్టు పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ బస్టాండ్ ప్రాంతంలో నిద్రిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారని మృతుడికి సంబంధించి ఎలాంటి ఆధారులు లభించలేదని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల అక్టోబర్ 5 (జనంసాక్షి)** మల్యాల మండలం ముత్యంపేట (కొండగట్టు) గ్రామానికి చెందిన బుర్ర నరేష్ గుండెపోటుతో మరణించగా సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 20వేల రూ ఆర్థిక సహాయం చేశారు.ఎమ్మెల్యే వెంట సర్పంచ్ ఆదిరెడ్డి, హనుమంతు,నాయకులు బత్తిని శ్రీనివాసగౌడ్, దొంగ ఆనంద రెడ్డి,శనివారపు తిరుపతి, పలువురు నాయకులు ఉన్నారు.

## వారసత్వ భూమి తెలియకుండా విక్రయించారని ప్రజావాణిలో ఫిర్యాదు

**మల్యాల అక్టోబర్ 5 (జనంసాక్షి)** వారసత్వ భూమిని,తమకు తెలియకుండా విక్రయించారని, మిగిలిన భూమినైనా తమ పేరిట మార్పిడి చేయాలని కోరుతూ ఇద్దరు అక్కచెల్లెళ్లు సోమవారం జగిత్యాల ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్కు ఫిర్యాదు.



**బాధితులు తెలిపిన వివరాల ప్రకారం**

మద్దుట్ల గ్రామానికి చెందిన మల్యాల హన్మయ్య భార్య గంగనర్సు పేరిట 1997 ఆగస్టు 1న భూమి 1 ఎకరం 03.5 గుంటల రిజిస్ట్రేషన్ చేశారు.కాలక్రమేణా గంగనర్సు,హన్మయ్య దంపతులు ఇద్దరూ మరణించారు.తమ తండ్రి హన్మయ్య తల్లి మరణాంతరం చిన్నమ్మతో కలిసి ఉన్నారని,తండ్రి మరణానంతరం తమకు తెలియకుండా చిన్నమ్మ ఆ భూమిలో నుండి 30 గుంటల భూమిని ఇతరులకు అమ్మేసిందని ప్రస్తుతం సర్వే నంబర్ 90 లో తమ తల్లి పేరిట 15 గుంటల భూమి మాత్రమే మిగిలి ఉందని, తల్లిదండ్రుల చట్టబద్ధమైన వారసులమైన తమ ఇద్దరి పేర్ల మీద ఆ 15 గుంటల భూమిని రెవెన్యూ రికార్డుల్లో మార్పిడి (విరాసత్) చేసి,తమకు న్యాయం చేయాలని కోరారు.

## నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కొరకు భూమి మంజూరు చేయాలని ఎమ్మార్వోకు వినతి పత్రం

**కథలాపూర్ అక్టోబర్ 5 (జనంసాక్షి )** కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామంలో నూతన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు ఎకరం స్థలం మంజూరు చేయాలని ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పపెల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 309లో ప్రభుత్వ భూమి ఉన్నది కావున అట్టి భూమిలో విద్యుత్ సబ్ స్టేషన్ నూతనంగా నిర్మాణం చేయుటకు ఎమ్మార్వో ని గ్రామ సర్పంచ్ సాంబ నవీన్ మరియు పాలకవర్గం గ్రామ రైతులు బాల్గం రాజారెడ్డి, మల్లేశం, హనుమండ్లు,మహిపాల్, చిన్నారెడ్డి, రాజేశం, విష్ణు,మరియు గ్రామ ప్రజలు మంజూరు చేయాలని విన్నవించుకున్నారు.



## మినీ స్టేడియం కు నిధులు మంజూరు చేయాలి

### ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి

**మల్లాపూర్, అక్టోబర్ 05 (జనంసాక్షి)** మండల కేంద్రంలో మినీ స్టేడియం కు నిధులు వెంటనే మంజూరు చేయాలని మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులకు మైదానము లో సరైన వసతులు లేక గాయాలకు, ఇబ్బందులకు గురవుతున్నారని, మంచినీటి సౌకర్యం, ఫ్లడ్ లైట్ల సౌకర్యం,రోడ్డు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను కోరారు.



## కాకా వెంకటస్వామి.. కార్మికులు మర్చిపోలేని పేరు

**○ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి**

**○ఐఎన్టీయూసీ సెంట్రల్ సెక్రటరీ గడ్డం తిరుపతి యాదవ్**



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి):** తెలంగాణ గర్వించదగ్గ నేత, మాజీ కేంద్ర మంత్రి, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ కార్మిక నేత కీ.శే. గడ్డం వెంకటస్వామి (కాకా) సేవలను ఈ తరం ఎన్నటికీ మర్చిపోలేదని ఐఎన్టీయూసీ సెంట్రల్ సెక్రటరీ గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. భవన నిర్మాణ కూలీగా తన జీవితాన్ని ప్రారంభించిన గడ్డం వెంకటస్వామి అంచెలంచెలుగా ఎదిగి పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు. శ్రామిక వర్గం సమస్యలను తనవిగా భావించి, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన నాయకుడిగా కాకా నిలిచిపోయారని కొనియాడారు.పెద్దపల్లి నుంచి పార్లమెంట్కు ఎన్నికై ప్రజల తరఫున, ముఖ్యంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమాల్లోనూ చురుకుగా పాల్గొని తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. కార్మికుల ఆత్మగౌరవానికి కాకా వెంకటస్వామి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కాకా చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా గడ్డం వెంకటస్వామి (కాకా) విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## బిజెపి బిఆర్ఎస్ పార్టీలు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న అబద్ధ ప్రచారాలు మానుకోవాలి

**కథలాపూర్, అక్టోబర్ 5 (జనంసాక్షి)** కథలాపూర్ మండలం కలిగొట సూరమ్మ చెరువు ప్రాజెక్టుపై నిన్నటి రోజున బిజెపి నాయకులు కిషన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆదివారం రోజు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలిచాల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాయితీ నాగరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వ్యగ్యారపు శ్రీహరి ఘాటుగా స్పందిస్తూ కలిగోట సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని బిఆర్ఎస్ అధికారంలో ఉన్న టైంలోనే స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అనేక మార్లు ప్రతి నెలలో 20వ తేదీని పాటిస్తూ వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేశామని అప్పటినుండి ఇప్పటివరకు కనీసం ఒక్కసారైనా ప్రాజెక్టు వైపు తొంగి చూడని బిజెపి వారు ఇప్పుడు వచ్చి నాణ్యత గురించి,లేదంటే పనులు సజావుగా సాగడం లేదని అనడం నిజంగా సిగ్గుచేటని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువలకుగాను భూమిని కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే భూమిని సేకరిస్తున్నామని రైతులు కూడా తమకు తగిన నష్టపరిహారం వచ్చిన తరువాత నే ప్రాజెక్టు నిమిత్తమై తమ భూములను సంతోషంగా ఇస్తున్నారని, లేనిపోని అబద్ధ ప్రచారాలతో సోషల్ మీడియాలో బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీల వారు అమాయక ప్రజలను రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తమ పార్టీ ఎక్కడ ఉనికిని కోల్పోతుందో అన్న భయంతో వారు ఇలాంటి అబద్ధ ప్రచారాలను చేస్తున్నారని, మన స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నారని ప్రజలందరికీ తెలుసు ఆది శ్రీనివాస్ కీ పార్టీలకతీతంగా అభిమానులు ఉన్న సంగతిని కొందరు స్వార్ధ రాజకీయ నాయకులు జీర్ణించుకోలేక ఇలాంటి అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని ఇప్పటికైనా అలాంటి అభివృద్ధి వ్యతిరేక పనులు ప్రచారాలు మానుకుంటే మంచిదని హితవు పలికారు అలాగే వారు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారిని విమర్శించే స్థాయి కోడిపెల్లి గోపాల్ రెడ్డి లేదని ఆయనతోపాటు ఇంకెవరికైనా సూరమ్మ చెరువు ప్రాజెక్టుపై అనుమానాలు ఉన్నచో సూరమ్మ చెరువు ప్రాజెక్టు వద్దకు వచ్చిన యెడల సంబంధిత అధికారులతో సహా మేము వచ్చి వాటిని తొలగిస్తామని కానీ అడ్డగోలుగా లేనిపోని అబద్ధ ప్రచారాలను బిజెపి బీఆర్ఎస్ వారు ప్రచారం చేయడం మానేసి ప్రాజెక్టు వద్దకు రావాలని ఈ సందర్భంగా వారు సవాలు విసిరారు.

# 10:30 దాటినా పత్తాలేని అధికారులు




## 11 తర్వాత నామమాత్రంగా రాక అధికారుల కోసం ఫిర్యాదుదారుల పడిగాపులు

**సదాశివనగర్, అక్టోబర్ 5 (జనంసాక్షి):** ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వర పరిష్కారం చూపించాల్సిన ప్రజావాణి కార్యక్రమం సదాశివనగర్ మండలంలో అధికారుల నిర్లక్ష్యంతో నామమాత్రంగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఉదయం 10:30 గంటలు దాటినా పలువురు అధికారులు హాజరు కాకపోవడంతో ఫిర్యాదుదారులు అధికారుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీ ఓ సురేందర్, ఆర్ అండ్ బి ఏ ఈ సూర్య నిర్ణీత సమయంలో పాల్గొన్నారు.

**11 గంటల తర్వాత ఒక్కొక్కరుగా రాక!**

ప్రజావాణి నిర్ణీత సమయానికి ప్రారంభం కావాల్సి ఉండగా, 11 గంటలు దాటిన తర్వాత అధికారులు మెల్లమెల్లగా కార్యాలయానికి చేరుకోవడం చర్చనీయాంశంగా మారింది. సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది.

**ప్రజావాణి అంటే ప్రాధాన్యత లేదా?**

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించాల్సిన అధికారులు సమయపాలన పాటించకపోవడంపై ఫిర్యాదుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమానికే అధికారులు ఆలస్యంగా వస్తే ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం ఎలా లభిస్తుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**సమయపాలనపై ఉన్నతాధికారుల దృష్టి సారించాలి**

ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సమస్యల పరిష్కార వేదికను కేవలం నామమాత్రపు కార్యక్రమంగా కాకుండా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.



## భిక్కనూరు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలికి సన్మానం

**భిక్కనూర్ అక్టోబర్ 05 (జనం సాక్షి ):** భిక్కనూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా ఇటీవల ఎన్నికైన బస్వాపూర్ గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి, దశబ్దాల తర్వాత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం భారీ మెజారిటీతో విజయం సాధించడంతో పాటు సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలుగా ఎన్నిక కావడంతో వారిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలుగా ఎన్నిక కావడంతో చాలా సంతోషకరమైన విషయం అన్నారు, గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఈసందర్భంగా సూచించారు,అదేవిధంగా మండలంలోని సర్పంచ్ ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజాసేవలో అంకిత భావంతో సాగాలని ఆకాంక్షించారు. ఈక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు తుడుం పద్మ స్వామి సన్మానం పట్ల షబ్బీర్ అలీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# రైతులకు 18 గంటల త్రీఫేజ్ విద్యుత్ ఇవ్వాలి

- 12 గంటలు కాదు.. 18 గంటల త్రీఫేజ్ విద్యుత్ ఇవ్వాలి
- వరి పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి..
- రైతు బాగుంటేనే దేశం బాగుపడుతుంది లేనిపక్షంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద
- రైతులతో ముట్టడి : డిబిఎఫ్ జిల్లా కన్వీనర్ సుతారి సుధాకర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎంతో కష్టపడి సాగు చేస్తున్న వరి పంటలు ప్రస్తుతం కీలక దశలో ఉన్నాయని, పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందకపోవడంతో పాటు విద్యుత్ కోతలు, అంతరాయాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆఃఈ కామారెడ్డి జిల్లా కన్వీనర్ సుతారి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి 12 గంటల త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాను 18 గంటలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుతారి సుధాకర్ మాట్లాడుతూ.. రైతులు పెట్టుబడులు పెట్టి, అప్పులు చేసి వరి సాగు చేస్తున్నారని, పంట చేతికందే సమయంలో విద్యుత్, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటే రైతు కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. రైతులకు కేటాయించిన విద్యుత్ సమయంలో తరచూ కోతలు, అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. విద్యుత్ సరఫరా సమయాలను ముందుగానే రైతులకు తెలియజేసి, వారు సకాలంలో పంటలకు నీరు పెట్టుకునే విధంగా సరఫరాను క్రమబద్ధీకరించాలని సూచించారు. సాగునీటి కొరతతో పంటలు ఎండిపోతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా విద్యుత్ సరఫరా కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లలో సమస్యలు ఏర్పడినప్పుడు వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన సందర్భాల్లో రైతులు రోజుల తరబడి వేచి ఉండకుండా తక్షణమే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వ్యవసాయ అధికారులు ప్రత్యేక సర్వే నిర్వహించి రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని సుతారి సుధాకర్ డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్, లైన్ సమస్యలపై రైతులు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

**ముట్టడికి సిద్ధం..**

పంటలు దెబ్బతింటున్న సమయంలో విద్యుత్ సమస్యల పేరుతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. 12 గంటల త్రీఫేజ్ విద్యుత్‌ను 18 గంటలకు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో సంబంధిత విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద తోటి రైతులతో కలిసి ముట్టడి కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు పంటకు నీరు, నీటికి విద్యుత్ అత్యవసరమని సుతారి సుధాకర్ పేర్కొన్నారు.

## తొర్లికొండలో హత్యాయత్నం

### బీరు సీసాతో వ్యక్తిపై దాడి

**జక్రాన్‌పల్లి అక్టోబర్ 05 (జనం సాక్షి ):** జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామానికి చెందిన తుమ్మల నాగేంద్ర అనే వ్యక్తిపై, తేదీ 04-10-2026 నాడు అదే గ్రామానికి చెందిన మంగ్లారం విహార్ అనే వ్యక్తి బీరు సీసాతో దాడి చేశాడు.

ముందుగా బీరు సీసాతో తలపై కొట్టి, అనంతరం పగిలిన బీరు సీసాతో శరీరంపై పొడవడంతో తుమ్మల నాగేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన నాగేంద్రను అతని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆర్మూర్‌లోని ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనపై తుమ్మల నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు మంగ్లారం విహార్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు జక్రాన్‌పల్లి పోలీసులు.

## తిప్పాపూర్ గ్రామ వ్యక్తి అదృశ్యం

### సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**ఎస్సై అనిల్ విజ్ఞప్తి**



**భిక్కనూరు అక్టోబర్ 05 (జనంసాక్షి):** భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ ఏదుల్మీయా(60) ఏళ్ల వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. వివరాలకు వెళ్లితే సెప్టెంబర్ 25వ తేదీ సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆయన భార్య మొహమ్మద్ మైమూదా బేగం భిక్కనూరు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన వ్యక్తి తెలుపు రంగు షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, ఆయన ఎత్తు సుమారు 6 అడుగులు,కోల ముఖం, తెల్లటి వెంట్రుకలు కలిగి ఉంటారని, వారు తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలరని, ఆయన వద్ద సెల్ ఫోన్ కూడా లేదని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు వివిధ ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఎవరికైనా సమాచారం తెలిసిన వెంటనే భిక్కనూరు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్ ఐ. ఎస్ అనిల్ కోరారు.

## పెగడాపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్



**బోధన్, అక్టోబర్ 5 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో సోమవారం అభివృద్ధి పనులను టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్ ప్రారంభించారు. ఈ మేరకు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో జోగు సందు రోడ్డు మొరముకు 10 లక్షలు నిధులు మంజూరు కాగా నిధులను మంజూరు చేసిన బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను ఏఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు, పిసిసి డెలిగేట్ గంగ శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ లిఖిత, సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, పోతారెడ్డి, రాజారెడ్డి, అంకినీడు రాంబాబు, బ్రహ్మారెడ్డి, గాంధారి నాగభూషణం, ఉప సర్పంచ్ షబ్బీర్, మోహన్, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో రోడ్డు ప్రమాదం ఇద్దరికి తీవ్ర గాయాలు

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 5 (జనంసాక్షి ) :** కరీంనగర్ కోర్టు చౌరస్తా వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. అశోక్ నగర్‌కు చెందిన పెద్ది సాయి వినీత్ (25), అతని సోదరుడు సన్నీ తేజ కలసి స్కూటీ (టీజీ 02 ఈ వై 3006)పై విశ్వ కేక్ జోన్ వైపు వెళ్తున్నారు. కోర్టు చౌరస్తా వద్ద మలుపు తిరుగుతుండగా, టీ జి ఎస్ ఆర్ టి సి కి చెందిన ఈ-బస్సు (టీజీ 02 టీ 2003) డ్రైవర్ బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ స్కూటీని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయి వినీత్, సన్నీ తేజలను తక్షణమే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి భార్య పెద్ది గీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**సిరికొండ అక్టోబర్ 5(జనంసాక్షి ):**
సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభ్యాసంపై ఏకాగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం ఎంతో ప్రయోజనకరమని, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.కళాశాలలోనే మధ్యాహ్న భోజనం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు భోజనం కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. దీంతో సమయం ఆదా కావడంతో పాటు పోషకాహారం తీసుకుని తదుపరి తరగతులకు సమయానికి హాజరయ్యే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి విద్యలో రాణించగలరని అన్నారు.
ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం ఎంతో సహాయకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఇటువంటి సంక్షేమ పథకాలు వారి భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.విద్యార్థులకు అందించే భోజనంలో శుభ్రత, నాణ్యత, పోషక విలువలు ఉండేలా సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ సూచించారు. భోజనం తయారు చేసే ప్రదేశం, వంట సామగ్రి, పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు భోజనం వడ్డించే సమయంలో కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలోనే భోజనం అందడం వల్ల సమయం ఆదా కావడంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత పెట్టేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గడ్డం రాజేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సదాశివనగర్ (జనంసాక్షి):**
పిఏసీఎస్ నామినేటెడ్ పోస్టులు ఏర్పాటు చేసి, రైతుల అభిప్రాయం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తమ కుళ్ళు బుద్ది ని చూపిందని సదాశివనగర్ మండల టి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సాయగౌడ్ తెలిపారు. రైతు అభిప్రాయలు లేకుండా నామినేటెడ్ పోస్టులు ఎంపిక చెయ్యడం రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధం అన్నారు. చట్టబద్ధతలేని నామినేట్ పోస్టులు కాంగ్రెస్ అహంకార పాలనకు అద్దం పడుతుందన్నారు. రైతులు కరెంట్ లేక ఇబ్బందులు పడుతుంటే, అన్నదాతలు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేస్తుంటే, పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తే పట్టించుకోలేని ప్రభుత్వం నామినేటెడ్ వైపు వెళ్తూ రైతులను రోడ్డున పాడేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి ఇప్పటికైనా రైతులపై చిత్తశుద్ధి ఉంటే నామినేట్ పదవులను పక్కనపెట్టి పోటీలో దిగాలన్నారు. ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ వైపు వెళ్తుందన్నారు. ప్రతి ఒకరు దొంగ హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదవుల కోసం మాత్రమే పని చేస్తుందని ఇందుకు నిదర్శనం నామినేటెడ్ పోస్టులు తెరపైకి తేవడం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డి సోషల్ మీడియా ఇంచార్జ్ మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, కడ్తాలా రాజు, అరగొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## భిక్కనూరు మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి కృషి చేస్తా: షబ్బీర్ అలీ

**మండల కేంద్రంలో స్కూల్ నిర్మాణానికి అనుకూలమైన స్థలం ఉన్నది కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**భిక్కనూరు అక్టోబర్ 05 (జనం సాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు 35ఎకరాల ప్రభుత్వ భూమి అనుకూలమైనటువంటి స్థలం ఉన్నందున మండల కేంద్రంలో నిర్మించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీని కలిసి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో గల శ్రీసిద్ధరామేశ్వర స్వామి ఆలయం సమీపంలో ప్రశాంత వాతావరణంలో గల స్థలం జాతీయ రహదారికి సుమారు 800 మీటర్ల దూరంలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ప్రతిపాదించినటువంటి రూ 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక పరిశీలన చేపట్టేందుకు టెక్నికల్ టీమ్ ను భిక్కనూరు మండల కేంద్రానికి పంపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని, అదేవిధంగా టెక్నికల్ టీమ్ ను పంపిస్తామని నాయకుల సమక్షంలో హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగన్న గారి నరేందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి,రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, భిక్కనూరు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ తిరుపతి భీమ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ యూనివర్సిటీ లో 'ఎథికల్ హ్యాకింగ్' పై వర్క్‌షాప్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 జనం సాక్షి:**
తెలంగాణ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో సైబర్ డ్వార్ ల్యాబ్స్ సహకారంతో సోమవారం 'ఎథికల్ హ్యాకింగ్' అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సైబర్ డ్వార్ ల్యాబ్స్‌కు చెందిన అమిత్ రాజ్ కర్మాకర్ ఆధునిక హ్యాకింగ్ విధానాలు, వాటి వల్ల ఎదురయ్యే సైబర్ ముప్పులు,వాటిని గుర్తించడం మరియు నివారించే మార్గాలపై అవగాహన కల్పించారు. డేటాబేస్ సర్వర్లపై సైబర్ దాడులు ఏ విధంగా జరగవచ్చో,వివిధ హ్యాకింగ్ పరికరాల ద్వారా సమాచారాన్ని దొంగిలించే అవకాశాలు, పెన్ కెమెరాల వంటి పరికరాలను దుర్వినియోగం చేసి ఫొటోలు, వీడియోలను సేకరించి బెదిరింపులకు పాల్పడే ప్రమాదాలను అర్థమయ్యే విధంగా వివరించారు. అదేవిధంగా, హ్యాకింగ్‌కు గురికాకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, హ్యాకింగ్ ప్రయత్నాలను గుర్తించే విధానాలు, సైబర్ దాడులను అడ్డుకునే మార్గాలను అమిత్ రాజ్ కర్మాకర్ ప్రాక్టికల్‌గా వివరించారు. విద్యార్థులు సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకుని, సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు.కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు, డాక్టర్ జి. వాణి తదితరులు పాల్గొన్నారు.సైబర్ డ్వార్ ల్యాబ్స్‌కు చెందిన అంజనేయులు మాట్లాడుతూ సాంకేతికంగా అభివృద్ధి చెందిన నేటి సమాజంలో విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎలాంటి మోసాలకు గురికాకుండా చాకచక్యంగా ముందుకెల్లాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ జ్యోత్స్న, వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటును కాపాడుదాం - ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం ఓటు భచావో - దేశ్ భచావో ఎల్లారెడ్డి లో భారీ ర్యాలీ

**జనంసాక్షి ఎల్లారెడ్డి అక్టోబర్ 05:**
ఎల్లారెడ్డి పట్టణంలో ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఓటు భాచావో – దేశ్ భాచావో "నినాదంతో భారీ ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ మంగళవారం ఉదయం 10:30 గంటలకుఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అధ్యక్షతన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ఈ భారీ ర్యాలీ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి అడుగు ఓటు – ప్రజాస్వామ్యానికి బలంఅనే నినాదంతో అందరూ ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా పోతన్కర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ గా డాక్టర్ శీను నాయక్ - శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 జనంసాక్షి:**
రెడ్ క్రాస్ చైర్మన్ గా పోతన్కర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ గా డాక్టర్ శీను నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. సోమవారం మధ్యాహ్నం రెడ్ క్రాస్ నిజామాబాద్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ఎలక్షన్ అధికారి శ్రీనివాస్ నిర్వహించారు.నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించిన15 మంది సభ్యుల్లో 15 మంది సభ్యులు కార్యవర్గ సమావేశానికి హాజరు అయ్యారు. 8 మంది సభ్యుల కోరం ఉన్న ఎన్నికల నిర్వహించవచ్చుని ఎలక్షన్ అధికారి తెలిపారు. పూర్తిస్థాయిలో సభ్యులు హాజరైన సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, రాష్ట్ర రిప్రెసెంటేటివ్ లకు నామినేషన్ సమర్పించారు. చైర్మన్ గా పోతన్కర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ గా డాక్టర్ శీను నాయక్, కోశాధికారిగా కెంపుల నాగరాజు, స్టేట్ రిప్రెసెంటేటివ్ గా జెస్సూ అనిల్ లు నామినేషన్ వేశారు. ఒక్కో పోస్టుకు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎలక్షన్ అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ ఆఫీసర్ ఎన్నికైన 15 మంది కార్యవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.



## పెంచికల్ పేట్ లో పోషణ మాస వేడుకలు

**కమాన్ పూర్ అక్టోబర్ 05, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా పోషకాహారం ప్రాధాన్యత పై గర్భిణీ స్త్రీలకి, బాలాంతలకి, పిల్లలు అలాగే గ్రామస్థులకి అవగాహన కల్పించారు. అందులో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె మాధవి–నారాయణ అంగన్‌వాడీ సూపర్వైజర్ సూర్యకళ, ఏఎన్ఎం మేటిల్ల, అంగన్‌వాడీ టీచర్లు కౌసల్య, ఈశ్వరి, ఆశా వర్కర్లు కల్యాణి, సుమలతతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరాన్ని వివరించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలి

## ఘనంగా 'అమ్మ హాస్పిటల్' ప్రారంభోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 5 (జనంసాక్షి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'అమ్మ హాస్పిటల్' ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. బిక్కనూర్ మండలం అంతంపల్లి సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నూతనంగా ఆసుపత్రి ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, అభిమానులు, పలువురు ప్రముఖులు హాజరై 'అమ్మ హాస్పిటల్' నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం

## పోషణ్ మాసం కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (జనంసాక్షి)

పోషణ్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోషణ్ మాసం కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని చైర్పర్సన్ తెలిపారు. ప్రతి కుటుంబం సమతుల్య ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం, పుట్టిన ఆడ శిశువులకు బేబీ కిట్ల పంపిణీ, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ కే న్యాయం జరగడం లేదు

## - సామాన్య ప్రజల సంగతి దేవుడెరుగు..? - మున్సిపల్ మాజీ చైర్మన్ త్రివేణి గంగాధర్..

ఆర్మూర్,అక్టోబర్ 5 (జనంసాక్షి):



ఆర్మూర్ పట్టణంలోని నరేంద్ర డిగ్రీ కళాశాల పక్కన అనుమతులకు విరుద్ధంగా ఇండ్లను నిర్మిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, టీపీఓ పట్టించుకోవడంలేదని మున్సిపల్ మాజీ చైర్మన్ త్రివేణి గంగాధర్ చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 3వ వార్డులో నరేంద్ర డిగ్రీ కళాశాల పక్కన తనకు 943 గజాల రిజిస్ట్రేషన్ స్థలం ఉందన్నారు. పుప్పాల శివరాజ్, రజిత, మగ్గిడి వెంకటేశ్ లకు మున్సిపల్ నుంచి అనుమతులు రావడంతో తన స్థలాన్ని ఆక్రమించి ఇండ్లను నిర్మిస్తున్నారన్నారు. స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారి ఆంజనేయులుకు ఫిర్యాదు చేస్తే పనులను ఆపి చర్యలు చేపట్టడం లేదన్నారు. నాన్ లేఔట్ ప్లాట్ లలో ఇండ్లను నిర్మిస్తే పక్క ప్లాట్ల యజమానుల ఎన్ఓసి తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఎన్ఓసి లేకుండ, పాలకవర్గానికి తెలియకుండా నిర్మాణాలు చేస్తున్నారన్నారు. ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్, టిపిఓ పట్టించుకోవడంలేదని చెప్పారు. ఈ విషయమై మున్సిపల్ లో అనేకసార్లు వెళ్లి ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. మున్సిపల్ లో ఏపని జరగడం లేదని తనలాగే చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిపిఓ 11:30 గంటలైనా కార్యాలయానికి రావడంలేదని చెప్పారు.గతంలో మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన తనకే ఇబ్బందులకు గురి చేస్తే, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు ఉంటాయో గ్రహించాలన్నారు. టిపిఓ ఆంజనేయులు సర్వే చేయించకుండానే సర్వే చేయించాను అంటూ చెప్పడం జరిగిందన్నారు. ఏడితో సర్వే చేయించి అనుమతి తీసుకున్న సర్వే నెంబర్లలో ఇండ్ల నిర్మాణాలు చేస్తున్నారా లేదా అన్నది చూడాలన్నారు. ఈ విషయమై తాను హైకోర్టులో కేసు వేయడం జరిగిందని చెప్పారు. తాను వెళ్లి అడగగా మున్సిపల్ కమిషనర్ తనకు తెలియదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అసలు ఏం జరుగుతుందో తెలియడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ చొరవ చూపి ఇండ్ల నిర్మాణ పనులను ఆపి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.




# తాళ్ళ రాంపూర్ వీడీసీని రద్దు చేయాలి

## ఆర్మూర్ లో భారీ నిరసన ధర్నా..

ఆర్మూర్,అక్టోబర్ 5(జనంసాక్షి):

భారత రాజ్యాంగ విరుద్ధమైన వీడీసీలను వెంటనే రద్దు చేయాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ,ధర్మ సమాజ్ పార్టీ,జిల్లా గౌడ కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా సోమవారం చేపట్టారు.తాళ్ళ రాంపూర్ గ్రామ గౌడ గీతా కార్మికుల,దళిత కుటుంబాల పై గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల పెత్తనాన్ని అణిచివేయాలని ఆర్మూర్ పట్టణంలో నిరసన తెలిపారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు.బీసీ, ఎస్సీ,ఎస్టీ,జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందెల సుమన్ మాట్లాడుతూ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి బాధితుల పక్షాన లేకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్,అధికారులు వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పారన్నారు.బాధితుల పక్షాన నిలబడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ అధ్యక్షతన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు రామా గౌడ్, జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రేమ్,మహిపాల్, జిల్లా నాయకులు మెడ గంగారాం, సుదర్శన్, మురళి, ఉమేష్, మహేష్, భుమేష్, మహిపాల్, మహేష్,మొకుడెబ్బ జాతీయ నాయకుడు సర్వాగౌడ్, గౌడ కుల సంఘాలు, సిపిఐ,ఆమ్ ఆద్మీ పార్టీ,ఎమ్మార్పీఎస్ మైలారం బాలు, జిల్లా గౌడ యువజన సంఘం అధ్యక్షుడు,కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్,జిల్లా గౌడ యువజన సంఘం కార్యవర్గం,బిఏఎం సిఈఎఫ్ నాయకులు బట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిఖిల్ ను అభినందించిన సెయింట్ పాల్ స్కూల్

ఆర్మూర్,అక్టోబర్ 5(జనంసాక్షి)

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కామారెడ్డి-నిజామాబాద్ జిల్లాల అండర్-17 బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో సెయింట్ పాల్స్ హై స్కూల్ విద్యార్థి బి.నిఖిల్ గెలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున సెయింట్ పాల్ స్కూల్ యాజమాన్యం సోమవారం అభినందించారు.సెయింట్ పాల్స్ హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.నిఖిల్ సాధించిన విజయం స్కూల్ కి గర్వకారణంగా నిలిచిందన్నారు.రాష్ట్రస్థాయి ఎంపికల్లో కూడా నిఖిల్ ఉత్తమ ప్రతిభ కనబరచాలని,తన అంకితభావం మరింత ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎనోక్ పాల్,ప్రిన్సిపాల్ సిసిలియా ఏంజెల్ పాల్,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




# సర్ ప్రక్రియను నిలిపివేయాలి

## భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

## సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 జనం సాక్షి:

దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ ప్రక్రియను వెంటనే ఆపివేయాలి అలాగే భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సర్ ప్రక్రియకు సంబంధించిన ప్రజల్లో పలు సందేహాలు ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.ఎన్నికల కమిషన్ లో అవకతవకలు జరిగినట్టు బయట పౌర సమాజానికి విషయం తెలిసినదే. ఈ సందర్భంలో ఎస్ ఐ ఆర్ ని నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ లో అవకతవకలకు పాల్పడిన జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలి, ఆయన తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కోరుతుంది.ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని మరియు ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసము, పారదర్శకత, నిష్పక్షపాత, భావన మరింత బలపడే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని,అలాగే ఎన్నికల సంఘం పనితీరుపై ప్రజలకు ఉన్న అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని ఆయన అన్నారు.ఎన్నికల కమిషనర్ పనితీరుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో ఎన్నికల కమిషన్ లో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ చేయించాలి. కావున పై అంశాలకు సంబంధిత ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజాస్వామ్య విలువలు మరియు ఓటు హక్కు పరిరక్షణకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, పార్టీ నాయకులు , డి. రమేష్, అఖిలాఫ్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం

కమ్మర్పల్లి అక్టోబర్ 05(జనంసాక్షి)

జాతీయ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిపోయారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ విమర్శించారు. ఇండియాకూటమి పిలుపు మేరకు సోమవారం రోజున మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ దేశంలో కోట్లాదిమంది ఓటు హక్కును నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ విరుద్ధంగా తొలగించడం అన్యాయమని అన్నారు. జ్ఞానేశ్ కుమార్ కేవలం బిజెపి పార్టీకి కోసమే పని చేస్తున్నారని జాతీయ ఎలక్షన్ కమిషనర్ పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎల్లేటి మోహన్, కార్యదర్శి శ్రీరాముల మురళి, సంజీవ్ మాజీ మండల అధ్యక్షులు సుంకేట రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,మాజీ వైస్ చైర్మన్ సుంకేటా బుచ్చన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డిబోయిన నరేందర్,హాస



కొత్తూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల శ్రీకాంత్,ఉప్లూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరుపాక నరేష్, నాయకులు బుచ్చి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, అజారుద్దీన్, గణేష్, నరేందర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.